నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
ఆదిలాబాద్
బుధవారం 4 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 4, 2023
ADILABAD
పేజీలు : 12
PAGES



దిలావర్‌పూర్ మండలంలోని గుండంపెల్లి వద్ద పూర్తయిన పంప్‌హౌస్



డెలివరీ సిస్టర్న్ వద్ద ట్రయల్ రన్‌ను పరిశీలిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డి(ఫైల్)

.. మధ్యపేజీలో

# గంగనీళ్ల జాతర



## నేడు శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్న కేటీఆర్

- రైతన్నలకు అంకితం చేసి నీటిని విడుదల చేయనున్న ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు
- దిలావర్‌పూర్ మండలంలోని గుండంపెల్లిలో రూ.714 కోట్లతో ప్యాకేజీ-27 పనులు
- నిర్మల్ నియోజకవర్గంలో గల 99 గ్రామాల్లోని 50 వేల ఎకరాలకు సాగు నీరు
- రెండు దశాబ్దాల కల సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సాకారం
- అన్నదాత కండ్లలో ఆనందం.. మంత్రి అల్లోలకు అండగా ఉంటామని వ్యాఖ్య

**గంగనీళ్ల ఎత్తిపోతల జాతరకు వేళయింది.** రెండు దశాబ్దాల నిర్మల్‌వాసుల కల సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సాకారం కానుంది. మహా పోచమ్మ గంగనీళ్ల జాతరకు ముందే గోదావరి నదీ జలాలు ఎత్తిపోయనుండడంతో అన్నదాత కండ్లలో ఆనందం వెల్లివిరుస్తున్నది. దిలావర్‌పూర్ మండలంలోని గుండంపెల్లి వద్ద నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ నంబర్ 27ను నేడు(బుధవారం) బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్.. ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) ప్రారంభించనున్నారు. శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఎత్తిపోతల పథకాన్ని రూ.714 కోట్లతో నిర్మించగా.. 99 గ్రామాల్లోని దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నది. 20 ఏండ్లుగా ఒకే పంటకు పరిమితమైన భూముల్లో ఇక మూడు పంటలు రానుండగా, అన్నదాతల సంతోషానికి అవధుల్లేకుండా పోతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, నిర్మల్ నియోజకవర్గ రైతులకు సాగు నీరందేలా చేసిన సీఎం కేసీఆర్‌కు రైతన్నలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

*- నిర్మల్, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ)*

# జలాల వేడుకకు జననేత

- నేడు నిర్మల్ జిల్లాలో ఐటీ, మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ పర్యటన
- ప్యాకేజీ-27 ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్న మంత్రి
- పాక్‌పట్లలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన
- ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సభ

**జననేత, యూత్ ఐకాన్,** ఐటీ, మున్సిపల్ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) బుధవారం నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి రూ.1,157 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మంత్రి కేటీఆర్ **ఉదయం 9.50 గంటలకు** హెలీకాప్టర్ ద్వారా చేరుకొని ప్యాకేజీ 27 ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌ను ప్రారంభిస్తారు. **11.10 గంటలకు** సోన్ మండలంలోని పాక్‌పట్లలో రూ.250 కోట్లతో నిర్మించనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులకు శంకుస్థాపన చేస్తారు. **మధ్యాహ్నం 12.15 గంటలకు** నిర్మల్ పట్టణంలో రూ.10.15 కోట్లతో నిర్మించనున్న సమీకృత మార్కెట్‌కు.. రూ.62.50 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రూ.50 కోట్ల నిధులతో నిర్మల్ పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతోపాటు ఇతర మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో **మధ్యాహ్నం 12.55 గంటలకు** ప్రగతి నివేదన సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం హైదరాబాద్ తిరిగి వెళ్తారు.

*- నిర్మల్, అక్టోబర్ 3(నమస్తే తెలంగాణ)*

మధ్యపేజీలో



నిర్మల్‌లో నిర్వహించే బహిరంగ సభకు ముస్తాబైన వేదిక

# కొత్త మండలాలుగా బెల్ తరోడా, మాలేగాం

ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన సర్కారు



మాలేగాం గ్రామం ముఖద్వారం

**నిర్మల్ జిల్లా ముథోల్** నియోజకవర్గంలోని బెల్ తరోడా, మాలేగాం గ్రామాలను కొత్త మండలాలుగా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 15 గ్రామాలను కలిపి మాలేగాం.. 12 గ్రామాలను కలిపి బెల్‌తరోడాలను మండలాలుగా ఏర్పాటు చేయాలని మంత్రులు కేటీఆర్, ఇంద్రకరణ్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే, ప్రజల డిమాండ్‌ను పరిగణలోకి తీసుకొని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం బెల్‌తరోడా, మాలేగాంలను మండలాలుగా ప్రకటిస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. *- భైంసా, అక్టోబర్ 3*